ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION

(A Statutory body of the Government of Andhra Pradesh)

3rd,4th&5th floors, Neeladri Towers, Sri Ram Nagar, 6" Battalion Road,

Atmakur (V). Mangalagiri (M), Guntur-522 503, Andhra Pradesh

Web: www.apache.org  Email: acapsche@gmail.com

# REVISED SYLLABUS OF SPECIAL TELUGU
# UNDER CBCS FRAMEWORK WITH EFFECT FROM 2023-2024

## SPECIAL TELUGUMAJOR/ MINOR
(1-8 Semesters)
(To be Implemented from 2023-24 Academic Year)

PROGRAMME: FOUR–YEAR - B.A. Honours (Special Telugu)

(With Learning Outcomes, Unit-wise Syllabus, References, Co-curricular Activities)

Andhra Pradesh State Council of Higher Education
(A Statutory body of the Government of Andhra Pradesh)
Revised UG Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24) Four years Degree Programme
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన డిగ్రీ పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

Special Telugu –ప్రత్యేక తెలుగు

Major/ Minor

Subject Curricular Frame Work

| Semester | Major (4 Cr) | | | Minor (4 Cr) | | |
|---|---|---|---|---|---|---|
| | Courses | Hours | Credits | Courses | Hours | Credits |
| Sem - 1 | | | | | | |
| Sem -2 | 2 | 2x4 = 8 | 8 | 1 | 1x4 = 4 | 4 |
| | | | | | | |
| Sem - 3 | 4 | 4x4 = 16 | 16 | 1 | 1x4 = 4 | 4 |
| Sem - 4 | 3 | 3x4 = 12 | 12 | 2 | 2x4 = 8 | 8 |
| | | | | | | |
| Sem -5 | 4 | 4x4 = 16 | 16 | 2 | 2x4 = 8 | 8 |
| Sem -6 | Semester Internship/ Apprenticeship/ OJT with 12 Credits | | | | | |
| | | | | | | |
| Sem -7 | 3 | 3x4 = 12 | 12 | | | |
| Sem -8 | 3 | 3x4 = 12 | 12 | | | |
| | 19 | 76 | 76 | 6 | 24 | 24 |

## Telugu Major/ Minor Papers

| Semester | Total Papers | Major (4 Cr) | Total Papers | Minor (4 Cr) |
|---|---|---|---|---|

| | | Paper Titles | | Paper Titles |
|---|---|---|---|---|
| Sem 1 | | | | |
| Sem 2 | 2 | 1. ప్రాచీన కవితా పరిచయం | 1 | 1.ఆధునిక కవితాపరిచయం |
| | | 2. ఆధునిక కవితా పరిచయం | | |
| Sem 3 | 4 | 3. ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర | 1 | 2. ఆధునిక కావ్యం |
| | | 4. ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర | | |
| | | 5. ప్రాచీన కావ్యం | | |
| | | 6. ఆధునిక కావ్యం | | |
| Sem 4 | 3 | 7. ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శ | 2 | 3. తెలుగు నాటకం |
| | | 8. తెలుగు నాటకం | | |
| | | 9. తెలుగులో బాల సాహిత్యం | | 4. తెలుగులో బాల సాహిత్యం |
| Sem 5 | 4 ఈ నాలుగు జతలలో ఏవైనా రెండు | 10.A. తెలుగుభాషాస్వరూపం B.తెలుగు రచనారీతులు | 2 ఈ నాలిగింటిలో మేజర్లో ఎంపిక చేసుకున్న వాటిలో రెండు | 5. తెలుగుభాషాస్వరూపం |
| | | 11.A. లలితకళలు B. జానపద కళలు | | 6. **లలితకళలు** |
| | | 12.A. మాధ్యమాలకు రచన B. అనువాద రచన | | 7. అనువాద రచన |
| | | 13.A. తెలుగు బోధన పద్ధతులు B. వాచికాభివృద్ధి | | 8. తెలుగు బోధన పద్ధతులు |
| Sem 6 | Semester Internship/ Apprenticeship/ OJT with 12 Credits | | | |

ఐదో సెమిస్టర్లో తెలుగు మేజర్ కు సంబంధించి, పైన పట్టికలో సూచించిన నాలుగు జతల పాఠ్యాంశాల్లో (10,11,12,13), విద్యార్థులు ఏవైనా రెండుజతలను ఎంపిక చేసుకొని చదవవలసి వుంటుంది. పాఠ్యాంశాలు విడగొట్టకుండా, కలిపే ఎంచుకోవాల్సి ఉంటుంది. వీటిలో ఏజతలనైతే మేజర్లోఎంపిక చేసుకుంటారో ఆ జతలలోని, పైన ఎంపిక చేసిన పేపర్లే మైనర్ పేపర్లుగా ఉంటాయి. ABCD అనే శీర్షిక విభజనకోసం చేసిందే కానీ, ప్రాధాన్యతాక్రమంలో చేసింది కాదు.

ఉదా : 10 మరియు 11 లేదా 11 మరియు 12 ఇలా ఏ రెండు జతలనైనా ఎంపిక చేసుకోవచ్చు. 10, 11 పేపర్లను మేజర్లో ఎంచుకుంటే మైనర్లో 5, 6 పేపర్లు మాత్రమే ఉంటాయి.

Vవ సెమిస్టర్లోని పాఠ్యప్రణాళిక పాక్షికంగా నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా తయారుచేయబడింది. కాబట్టిఅధ్యాపకులు పాఠ్యప్రణాళికలో ఉద్దేశించిన నైపుణ్యశిక్షణను క్షేత్రస్థాయిలో విద్యార్థులకు అందించే దృష్టితో బోధన చేయాల్సి ఉంటుంది.

Andhra Pradesh State Council of Higher Education
(A Statutory body of the Government of Andhra Pradesh)
Revised UG Special Telugu Major& Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు– సెమిస్టర్ - II -మేజర్ - పేపర్ -1

**ప్రాచీనకవితాపరిచయం**

**అభ్యసన లక్ష్యాలు**

1. ప్రాచీనతెలుగుకవితాసౌందర్యాన్ని, విశిష్టతనుగుర్తించడం, భక్తి కవిత్వ విశిష్టతను, భక్తితత్వాన్ని అర్థం చేసుకునేలా చేయడం, మార్గకవితకువ్యతిరేకంగాతలెత్తినదేశికవిత్వోద్యమాన్ని అవగాహన చేయించడం, శివకవులకాలంనాటిమత, ధార్మికపరిస్థితులను, భాషావిశేషాలనుగ్రహింపజేయడం

2. తెలుగుజాతిసంప్రదాయాలనుగ్రహిస్తూ, తెలుగువారిసంస్కృతిలోఒకభాగమైనపద్యకవిత్వంవికాసం చెందిన విధానాన్ని,

మహాభారతరచనావిశిష్టతనుగ్రహిస్తూఅందులోనికావ్యశిల్పాన్ని తెలుసుకునేలా చేయడం

3. పురాణ వైశిష్ట్యాన్ని గమనించడంతోపాటు భాగవత రచనా విధానాన్ని, పోతన కవిత్వ లక్షణాలను, శబ్దాలంకారాలవిశిష్టతను తెలియజేయడం

4. కావ్యంప్రబంధ ప్రక్రియలోకిపరిణమించినపైనాన్ని,ప్రబంధయుగవిశిష్టతను అర్థం చేసుకోవడం,కావ్యవస్తువులోకాలానుగుణంగావచ్చినమార్పులు, కావ్య చామత్కారాలు పరిచయం చేయడం

5. కావ్య రచనా శైలిని అర్థం చేసుకోవడం, రామాయణ కావ్య విశేషాలను పరిచయం చేయడం

Andhra Pradesh State Council of Higher Education
(A Statutory body of the Government of Andhra Pradesh)
Revised UG SpecialTelugu Major & Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

## తెలుగు- సెమిస్టర్ - II -మేజర్ - పేపర్ -1

## ప్రాచీనకవితాపరిచయం– పాఠ్య ప్రణాళిక

**యూనిట్-I**

బెజ్జమహాదేవి కథ - పాల్కురికిసోమన

(బసవపురాణం - తృతీయాశ్వాసం - 151వపుటనుండి160వపుటవరకు) ('మఱియునువిను బెజ్జమహాదేవియనంగ.... యమ్మవ్వయనునామమయ్యెవెండియును')

1. కవిపరిచయం –పాల్కురికి సోమన
2. పాల్కురికి సోమన - కవితా లక్షణాలు
3. బెజ్జమహాదేవి కథ - పాఠ్యాంశం
4. బెజ్జమహాదేవి కథ - పాఠ్యాంశ సందేశం

**యూనిట్-II**

నాడీజంఘోపాఖ్యానం- తిక్కన

(ఆంధ్రమహాభారతం - శాంతిపర్వం- తృతీయాశ్వాసం)

"మఱునాడునదీనందనునుంగొలిచియుండిధర్మనందనుడు.... (472వపద్యం) నుండిభీష్ముడుభీమాగ్రజునకుంజెప్పె... (528వచనం) వరకు

5. కవి పరిచయం - తిక్కన
6. తిక్కన - కవిత్వ లక్షణాలు
7. నాడీజంఘోపాఖ్యానం - పాఠ్యాంశం
8. నాడీజంఘోపాఖ్యానం – పాఠ్యాంశ సందేశం

**యూనిట్-III**

ప్రహ్లాదచరిత్రము - బమ్మెరపోతన (ఆంధ్రమహాభాగవతం-సప్తమస్కంధం)

115వపద్యం “తనయందునుండి”185వపద్యం... “జనకద్రోహిన్మహింగంటిరే" వరకు)

9. కవి పరిచయం – పోతన
10. పోతన - కవిత్వ లక్షణాలు
11. ప్రహ్లాదచరిత్రము - పాఠ్యాంశం
12. ప్రహ్లాదచరిత్రము - పాఠ్యాంశ సందేశం

**యూనిట్-IV**

వరూధినీప్రవరులు- అల్లసానిపెద్దన(స్వారోచిషమనుసంభవము - ద్వితీయాశ్వాసం)

(3వపద్యం "అటఁజనికాంచె.....నుండి.... 77వవచనం, నిత్యకృత్యసత్కర్మకలాపంబునిర్వర్తించె" వరకు)

13. కవి పరిచయం – పెద్దన
14. పెద్దన - కవిత్వ లక్షణాలు
15. ప్రబంధ ప్రక్రియా వైశిష్ట్యం
16. వరూధినీప్రవరులు - పాఠ్యాంశం

**యూనిట్-V**

అశోకవనంలోజానకి–(మొల్లరామాయణము - సుందరకాండము)

"హనుమంతుడురామునికుశలవార్తనుసీతకువిన్నవించుట"

(90 వపద్యం- “తనకుదిక్కులేమిఁదలపోసిదుఃఖింప, పవనసుతుడుమనుజభాషపలికె” .....నుండి123వపద్యంనిజంబునమ్ముమా!" వరకు)

17. కవయిత్రి పరిచయం – మొల్ల
18. మొల్ల కవిత్వ లక్షణాలు
19. అశోకవనంలోజానకి - పాఠ్యాంశం
20. అశోకవనంలోజానకి – పాఠ్యాంశ సందేశం

**ఆధార గ్రంథాలు**

1. శ్రీమదాంధ్రమహాభారతము (శాంతిపర్వము)-తిరుమలతిరుపతిదేవస్థానంప్రచురణ
2. స్వారోచిషమనుసంభవము - అల్లసానిపెద్దన (వావిళ్ళవారిప్రచురణ)
3. బసవపురాణము- పాల్కురికిసోమన (వావిళ్ళవారిప్రచురణ)
4. ఆంధ్రమహాభాగవతము - తిరుమలతిరుపతిదేవస్థానంప్రచురణ
5. మొల్లరామాయణము - ఎమెస్కోప్రచురణ:

- ఆయాపాఠ్యాంశాలఅభ్యాసంలోప్రతి పదార్థపద్యాలు, కంఠస్థపద్యాలు, సందర్భవాక్యాలు, సంగ్రహ సమాధానప్రశ్నలు, వ్యాసరూపసమాధానప్రశ్నలు, ఛందోవిశేషాలు, అలంకారాలప్రస్తావనతప్పనిసరిగాఇవ్వాలి.
- పాఠ్యాంశం ఆధారంగా ఆయా కవుల కవిత్వ లక్షణాలను బోధించాలి.

**సూచించబడినసహపాఠ్యకార్యకలాపాలు**

1. ప్రాచీనపాఠ్యాంశాల్లోనివిషయాలనునేటిసామాజికదృష్టితోపునర్మూల్యాంకనంచేయించడం
2. పాఠ్యప్రణాళికలోనిఅంశాలపైవిద్యార్థులచేతసమీక్షలు/వ్యాసాలు/సెమినార్లునిర్వహింపచేయడం
3. ప్రాచీనతెలుగుకవులనిర్ణీతపద్యకావ్యాలపైవిద్యార్థులచేతవిశ్లేషణచేయించడం–‘కేస్స్టడీ’
4. తరగతిగదిలోశీర్షికలనిచ్చివిద్యార్థులచేతపద్యరచనకుప్రయత్నింపజేయడం
5. క్రిందికవులరచనల్లోనిఅంశాలనుప్రత్యేకంగాపరిశీలింపజేయడం

అ. నలోపాఖ్యానం - నన్నయ్య ఆ. కీచకవధ - తిక్కన

ఇ. జడివాన (వర్ణన)– ఎర్రన ఈ. గజేంద్రమోక్షం - పోతన

ఉ. పారిజాతాపహరణఘట్టం – తిమ్మన

6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకుసంబంధించినపర్యాటకప్రదేశాలనుసందర్శించడం

**కంఠస్థ, ప్రతిపదార్థ పద్యాలు**

**నాడీ జంఘోపాఖ్యానం**

విను మొక బ్రాహ్మణుడు .... వణిగ్జనంబుతోన్

అతడును దివ్యబోధమున .... బ్రస్తుతించుచున్

**ప్రహ్లాద చరిత్రము**

పానీయములు ద్రావుచుం .....డేతద్విశ్వమున భూపరా!

పుత్రుల్ నేర్చిన నేరకున్న ... నెగులుంబొందింప నెట్లోర్చెనో

ఎల్ల శరీర ధారులకు .. నుండుట మేలు నిశాచరాగ్రణీ!

తను హృద్భాషల సఖ్యమున్...... సత్యంబు దైత్యోత్తమా!

అచ్చపు చీకటింబడి ........ హరి ప్రబోధముల్

కానని వాని నూతగొని.. .. దానవేశ్వరా!

**<u>వరూధినీ ప్రవరులు</u>**

అటజనికాంచె .. కరకంపితసాలము శీతశైలమున్

ఎక్కడివాడొ యక్షతనయేందు .. నను వీడు పరిగ్రహించినన్

ఎవ్వతె వీవు......... శుభంబు నీకగున్

ఇంతలు కన్నులుండ ...... మాటలేటికిన్

ఎక్కడి యూరు ..........యీ లవలీనికుంజముల్

తలమే బ్రహ్మకు నైన ....... మధ్యాహ్నముం దెల్పెడిన్

ఆతడా వాత పరంపరా ...........శిరోరత్నమున్

అనిమేష స్థితి ..........మెయిం జూపట్టినా నత్తరిన్

**<u>అశోకవనంలో జానకి</u>**

తమ్ముని గూడి పుణ్య గుణధాముడు ........దక్షిణ భూభాగము చూడ బంపు

ఇచ్చిన జూచి .. నమ్మిక పుట్టునట్టుగన్

రాముని .. తానవి సూపిన జూచి మెచ్చుచున్

రవికుల వార్ధిచంద్రుడగు ....... బ్రహ్మ కల్పముల్

జనకుని భంగి ....... జాటిచెప్పమా

నీ విభుడబ్ధి దాటి .. నిజంబు నమ్ముమా

**<u>అభ్యసన ఫలితాలు</u>**

ఈకోర్సువిజయవంతంగాముగించాక, విద్యార్థులుక్రిందిఅభ్యసనఫలితాలనుపొందగలరు.

1. మార్గకవితకువ్యతిరేకంగాతలెత్తినదేశికవిత్వోద్యమాన్నిఅవగాహనచేసుకుంటారు. శివకవులకాలంనాటిమత, ధార్మికపరిస్థితులను, భాషావిశేషాలనుగ్రహిస్తారు.

2. తిక్కనమహాభారతరచనావిశిష్టతనుగ్రహిస్తూ, అందులోనికావ్యశిల్పంద్వారారసానుభూతిని పొందగలరు. ఉపాఖ్యానాలలోనిసందేశాన్నిగ్రహించగలరు.

3. పోతనభాగవతవిశిష్టతను, భక్తితత్వాన్ని అర్థంచేసుకోగలరు.

4. కావ్యంప్రబంధ ప్రక్రియలోకిపరిణమించినవైనాన్ని తెలుసుకుంటారు. ప్రబంధయుగవిశిష్టతను, అల్లసానికవితలోనిజిగిబిగినిఆస్వాదించగలరు. కావ్యవస్తువులోకాలానుగుణంగావచ్చినమార్పులుగ్రహించగలరు

5. ప్రాచీనతెలుగుకవితాసౌందర్యాన్ని, విశిష్టతనుగుర్తిస్తారు. తెలుగుజాతిసంప్రదాయాలనుగ్రహిస్తూ, తెలుగువారిసంస్కృతిలోఒకభాగమైనతెలుగుపద్యకవిత్వంవికాసంచెందినవిధానాన్ని, మొల్ల కవితా శైలినివిశ్లేషణాత్మకంగాఅవగాహనచేసుకోగలరు.

**<u>ప్రశ్నాపత్రనమూనా</u>**

అ – విభాగము 5x5=25 మా

సంక్షిప్తసమాధానప్రశ్నలు - ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇస్తూ, మొత్తం పదిప్రశ్నలుఇచ్చిఐదింటికిసమాధానంరాయమనాలి.

ఆ - విభాగము 5x10=50మా

వ్యాసరూపసమాధానప్రశ్నలు-ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇచ్చి ఒకప్రశ్నకుసమాధానంరాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తంప్రశ్నలు5.

సంక్షిప్తసమాధానప్రశ్నల్లో కంఠస్థ పద్యాలు, సందర్భ సహిత వ్యాఖ్యలు, వ్యాస రూప సమాధాన ప్రశ్నల్లో ప్రతిపదార్థాలు ఇవ్వాలి.

Andhra Pradesh State Council of Higher Education
(A Statutory body of the Government of Andhra Pradesh)
Revised UGSpecial Telugu Major & Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

<u>తెలుగు-సెమిస్టర్ - II –మేజర్ - పేపర్ -2</u>

<u>తెలుగు– సెమిస్టర్ - II –మైనర్ - పేపర్ -1</u>

**<u>ఆధునికకవితాపరిచయం</u>**

**అభ్యసన లక్ష్యాలు**

1. వర్తమానతెలుగుజీవనంలోఒకభాగమైనఆధునికతెలుగుకవిత్వంతీరుతెన్నులను, సౌందర్యాన్నివిశ్లేషణాత్మకంగాఅవగాహనచేసుకోవడం, దేశభక్తి, సామాజికఅసమానతలనివారణ, మానవతావాదంమొదలైనభావాలనుపెంపొందింపజేయడం

2. సున్నితమైనభాషనుఉపయోగిస్తూ, ఉత్తమభావాలనుప్రకటించేసామర్థ్యాన్నిఅందుకునేలా చేయడం, సమాజంలోని అసమానతలను కవిత్వం ద్వారా ఖండింపజేయడం, విభిన్న కవితా వస్తువులతో కవిత్వాన్ని రాయించడం

3.వ్యవహారికభాషలోసామాజికచైతన్యాన్నిప్రోత్సహించేకవిత్వంరాయడానికిప్రేరణపొందడం, ఆధునికకాలంలోకవితల్లోను, వస్తువులోను, భావంలోనువచ్చినమార్పులనుగ్రహింప జేయడం

4. దీర్ఘ కావ్య ప్రక్రియను, రచనా విధానాన్ని అర్థం చేసుకోవడం, శిల్పంలోస్వేచ్ఛను, భావప్రకటనలోవచ్చినమార్పులను, సమాజానికిభాషదగ్గరకావడాన్నిఅవగాహనకలిగించడం

5. కవిత్వ రచనా విధానంలో అలంకారం, ప్రతీక, భావ చిత్రం ఉపయోగించేలా చేయడం, కవిత్వంలో ఉన్న వివిధ రకాల వాదాలను, భావ వ్యక్తీకరణను పరిచయం చేయడం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ - II –మేజర్ - పేపర్ -2

తెలుగు– సెమిస్టర్ - II –మైనర్ - పేపర్ -1

**ఆధునికకవితా పరిచయం - పాఠ్యప్రణాళిక**

**యూనిట్–I జాతీయోద్యమ కవిత్వం**

1. కవి పరిచయం - రాయప్రోలుసుబ్బారావు
2. జన్మభూమి (గేయం) - రాయప్రోలుసుబ్బారావు
3. కవి పరిచయం - గరిమెళ్ళ సత్యనారాయణ
4. మా కొద్దీ తెల్ల దొరతనం – గరిమెళ్ళ సత్యనారాయణ

**యూనిట్–II భావ కవిత్వం**

5. కవి పరిచయం - దేవులపల్లి కృష్ణశాస్త్రి
6. స్వేచ్ఛా గీతం - కవితాఖండిక
7. కవి పరిచయం - దేవరకొండబాలగంగాధరతిలక్
8. అమృతంకురిసినరాత్రి- కవితాఖండిక

**యూనిట్–III అభ్యుదయ కవిత్వం**

9. కవి పరిచయం - గుంటూరు శేషేంద్ర శర్మ
10. ఆధునిక మహాభారతం - ప్రజా పర్వం – ఒకటో సర్గ
11. కవి పరిచయం - శివసాగర్
12. నరుడో భాస్కరుడో - కవితా ఖండిక

**యూనిట్–IVదళిత కవిత్వం**

13. కవి పరిచయం - ఎండ్లూరి సుధాకర్
14. గోసంగి కావ్య నేపథ్యం
15. గోసంగి – దీర్ఘ కావ్యం
16. దీర్ఘ కావ్య ప్రక్రియ – లక్షణాలు, కవిత్వ శైలి

**యూనిట్–V స్త్రీ వాద కవిత్వం**

17. కవయిత్రి పరిచయం - సావిత్రి
18. బందిపోటు–కవితా ఖండిక
19. కవయిత్రి పరిచయం - విమల
20. సౌందర్యాత్మక హింస–కవితా ఖండిక

**<u>ఆధార గ్రంథాలు:</u>**

1. జన్మభూమి (గేయం) - రాయప్రోలు సుబ్బారావు
2. జాతీయ గీతాలు - గురజాడ రాఘవ శర్మ
3. కృష్ణ పక్షం - దేవులపల్లి కృష్ణ శాస్త్రి
4. అమృతం కురిసిన రాత్రి - దేవరకొండ బాలగంగాధర తిలక్

(కవితా సంపుటంలోని82వపుటనుండి83వపుటవరకు)

5. నరుడో భాస్కరుడో - శివసాగర్

6. ఆధునిక మహాభారతం - గుంటూరు శేషేంద్ర శర్మ

7. గోసంగి - ఎండ్లూరి సుధాకర్

8. నీలి మేఘాలు - కవితా సంకలనం – స్త్రీ వాద కవిత్వం

9. అడవి ఉప్పొంగిన రాత్రి – విమల

- ఆయా పాఠ్యాంశాల అభ్యాసంలో ముఖ్యమైన కవితా పంక్తులనుమాత్రమే సందర్భ వాక్యాలుగా ఇవ్వాలి.

**సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు:**

1. ఒక కవి/రచయిత/ విమర్శకుడితో ఉపన్యాసం ఇప్పించడం

2. పాఠ్యప్రణాళికలోని కవితల మీద విద్యార్థులచేత సమీక్షలు/ సెమినార్/వ్యాసాలు రాయించడం

3. ఆధునిక కవియొక్క కవిత్వాన్ని విశ్లేషించడం –కేస్ స్టడీ నిర్వహణ

4. తరగతిగదిలోనే ఒక శీర్షిక ఇచ్చి, విద్యార్థులతో సొంతంగా కవితలు రాయించడం

5. కింది కవితలను విద్యార్థులచేత పరిశీలింపజేయడం

 అ. ముత్యాల సరాలు - గురజాడ అప్పారావు,

 ఆ. నవకవిత - శ్రీశ్రీ (మహాప్రస్థానం నుండి)

 ఇ. సుషుప్తి - అజంతా

 ఈ. గోసంగి - ఎండ్లూరి సుధాకర్

 ఉ. వంటిల్లు – విమల

6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

**అభ్యసన ఫలితాలు**

ఈకోర్సువిజయవంతంగాముగించాక, విద్యార్థులుక్రింది అభ్యసనఫలితాలనుపొందగలరు.

1. వర్తమానతెలుగుజీవనంలోఒకభాగమైనఆధునికతెలుగుకవిత్వంతీరుతెన్నులను, సౌందర్యాన్నివిశ్లేషణాత్మకంగాఅవగాహనచేసుకుంటారు. దేశభక్తి, సామాజికఅసమానతలనివారణ, మానవతావాదంమొదలైనభావాలుపెంపొందుతాయి.

2. సున్నితమైనభాషనుఉపయోగిస్తూ, ఉత్తమభావాలనుప్రకటించేసామర్థ్యాన్నిఅందుకుంటారు.సమాజంలోని అసమానతలను కవిత్వం ద్వారా ఖండించడం, విభిన్న కవితా వస్తువులతో కవిత్వాన్ని రాయడం నేర్చు కుంటారు.

3.వ్యవహారికభాషలోసామాజికచైతన్యాన్నిప్రోత్సహించేకవిత్వంరాయడానికిప్రేరణపొందుతారు.

ఆధునికకాలంలోకవితల్లోను, వస్తువులోను, భావంలోనువచ్చినమార్పులనుగ్రహించడం వల్ల కవిత్వ రచనా విధానం తెలుస్తుంది.

4. దీర్ఘ కావ్య ప్రక్రియను, రచనా విధానాన్ని అర్థం చేసుకుంటారు. శిల్పంలోస్వేచ్ఛను, భావప్రకటనలోవచ్చినమార్పులను, సమాజానికికావ్యభాషదగ్గరకావడాన్నిఅవగాహనచేసుకుంటారు.

5. కవిత్వ రచనా విధానంలో అలంకారం, ప్రతీక, భావ చిత్రం ఉపయోగాన్ని తెలుసుకుంటారు. కవిత్వంలో ఉన్న వివిధ రకాల వాదాలను, భావ వ్యక్తీకరణను గ్రహిస్తారు.

**<u>ప్రశ్నాపత్రనమూనా</u>**

అ – విభాగము 5x5=25 మా.

సంక్షిప్తసమాధానప్రశ్నలు - ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇస్తూ,మొత్తం పదిప్రశ్నలుఇచ్చిఐదింటికిసమాధానంరాయమనాలి.

ఆ - విభాగము 5x10=50మా,

వ్యాసరూపసమాధానప్రశ్నలు-ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇచ్చి ఒకప్రశ్నకుసమాధానంరాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తంప్రశ్నలు5.

Andhra Pradesh State Council of Higher Education
(A Statutory body of the Government of Andhra Pradesh)
Revised UGSpecial Telugu Major & Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ - III–మేజర్ - పేపర్ -3

## ప్రాచీనతెలుగుసాహిత్యచరిత్ర

**అభ్యసన లక్ష్యాలు**

1. తెలుగువారిచరిత్రకుతెలుగుసాహిత్యచరిత్రకు ఉన్న సంబంధం తెలియజేయడం

తెలుగుసాహిత్యక్రమపరిణామాన్నిగురించినస్థూలమైనఅవగాహననుపెంపొందించడం

తెలుగులోఉన్నరెండుసాహిత్యసంప్రదాయాలైనమౌఖిక, లిఖితరూపాలనుగుర్తింప జేయడం

2. వివిధ సాహిత్యప్రక్రియలవికాసాన్నిఅవగాహనచేయించడం

నన్నయమహాభారతరచన, నన్నయకవితారీతులు, నన్నయభారతాంధ్రీకరణవిధానాన్ని తెలియ జేయడం

3. సృజనాత్మక పద్య సాహిత్యాన్నిబోధించడంద్వారావిద్యార్థుల్లోసాహిత్యంపట్లసంవేదనను, అభిరుచిని, విమర్శనాత్మకవిశ్లేషణాశక్తినిపెంపొందింపజేయడం

4. ఆయాశాస్త్రాల్లోకృషిచేసేవారికిఆరంగంలోవిషయజ్ఞానంఎలాఅవసరమోతెలుగుసాహిత్యంలోకృషిచేసేవారికితెలుగులో పాండిత్యంఅవసరం కనుక ప్రబంధ ప్రక్రియను పరిచయం చేయడం

5. దక్షిణాంధ్రయుగవైశిష్ట్యం, రఘునాథనాయకుని సాహిత్య పోషణతో పాటు ఆ యుగ సాహిత్యాన్ని పరిచయం చేయడం ద్వారా కావ్యాల పట్ల అభిరుచిని పెంచడం

Andhra Pradesh State Council of Higher Education
(A Statutory body of the Government of Andhra Pradesh)
Revised UGSpecial Telugu Major & Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ - III–మేజర్ - పేపర్ -3

**ప్రాచీనతెలుగుసాహిత్యచరిత్ర - పాఠ్యప్రణాళిక**

**యూనిట్-1 : ప్రాఙ్నన్నయయుగం**

1. వాఙ్మయం-సారస్వతం-సాహిత్యం
2. సాహిత్యఅధ్యయనపద్ధతులు
3. సాహిత్యచరిత్ర-యుగవిభజన, 'చరిత్ర-సంస్కృతి-సమాజం-సాహిత్యం' సంబంధాలు
4. ప్రాఙ్నన్నయయుగం - భాషాసాహిత్యాలు

**యూనిట్-II ఇతిహాస యుగం– శివకవి యుగం**

5. నన్నయమహాభారతరచన, నన్నయకవితారీతులు
6. నన్నయభారతాంధ్రీకరణవిధానం
7. శివకవి యుగం -నన్నెచోడుడు, మల్లికార్జునపండితారాధ్యుడు, పాల్కురికిసోమనాథుడు
8. మార్గ-దేశీభేదాలు, దేశి కవిత్వోద్యమం, పండితత్రయం

**యూనిట్-III: కావ్య-పురాణయుగం**

9. తిక్కనమహాభారతరచన,తిక్కనకవితాశిల్పం
10. ఎఱ్ఱనభారతారణ్యపర్వశేషరచన, ఎఱ్ఱనసూక్తివైచిత్రి
11. శ్రీనాథునికృతులు-సమీక్ష
12. పోతన- భాగవతరచన

**యూనిట్-IV: ప్రబంధయుగం**

13. ప్రబంధలక్షణాలు
14. అష్టదిగ్గజకవులు–కృతులు– సమీక్ష
15. శ్రీకృష్ణ దేవరాయులు – ఆముక్త మాల్యద -ప్రబంధలక్షణాలు -సమన్వయం
16. మనుచరిత్ర - ప్రబంధలక్షణాలు -సమన్వయం

**యూనిట్-V: దక్షిణాంధ్రయుగం**

17. పదసాహిత్యం
18. యక్షగానాలు
19. దక్షిణాంధ్రయుగవైశిష్ట్యం
20. రఘునాథనాయకుడు–కృతులు-సమీక్ష

**ఆధారగ్రంథాలు:**

1. మార్గ – దేశి – వడ్లమూడి గోపాల కృష్ణయ్య
2. ఆంధ్ర సాహిత్యచరిత్ర - ఆచార్యపింగళిలక్ష్మీకాంతం
3. ఆంధ్రవాఙ్మయచరిత్రము - ఆచార్యదివాకర్లవేంకటావధాని
4. సమగ్రాంధ్రసాహిత్యం - ఆరుద్ర
5. తెలుగుసాహిత్యసమీక్ష (మొదటిసంపుటం) - ఆచార్యజి. నాగయ్య
6. చారిత్రకసామాజికనేపథ్యంలో తెలుగుసాహిత్యచరిత్ర - ఆచార్యముదిగంటిసుజాతారెడ్డి

**సూచించబడినసహపాఠ్యకార్యక్రమాలు**

1. వివిధసాహిత్యచరిత్రగ్రంథాలఆధారంగావిద్యార్థులచేతపాఠ్యప్రాణాళికపైసమీక్షావ్యాసాలు రాయించడం.

2. తరగతిగదిలోఒక్కొక్కవిద్యార్థికిప్రత్యేకాంశంగాఒకప్రత్యేకకవిని/రచయితనుఅంశంగాఇచ్చి, అందులోప్రాజెక్టుతయారుచేయించడం.

3. వివిధకవుల/కావ్యాలకావ్యగుణాలను,రచనల్లోనిసామాన్యాంశాలనుతులనాత్మక పద్ధతిలోచర్చించడం. ఉదా:ఎఱ్ఱన,నాచనసోమనలకవితాతారతమ్యపరిశీలన.

4. సాహిత్యయుగవిభజననుచారిత్రకదృష్టితోపరిశీలింపజేయడం.

5. ఆయాకాలాల్లోనిసామాజికపరిస్థితులఆధారంగాకావ్యవస్తువుల్లోచోటుచేసుకొన్న మార్పులనునమోదుచేయించడం.

6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకుసంబంధించినపర్యాటకప్రదేశాలనుసందర్శించడం.

**అభ్యసన ఫలితాలు**

ఈకోర్సువిజయవంతంగాముగించాక, విద్యార్థులుక్రిందిఅభ్యసనఫలితాలనుపొందగలరు.

1. తెలుగువారిచరిత్రకుతెలుగుసాహిత్యచరిత్రకు ఉన్న సంబంధం తెలుసుకుంటారు.

తెలుగుసాహిత్యక్రమపరిణామాన్నిగురించినస్థూలమైనఅవగాహనను పొందడంతో పాటు తెలుగులోఉన్నమౌఖిక, లిఖితసాహిత్య రూపాలనుగుర్తిస్తారు.

2. వివిధ సాహిత్యప్రక్రియలవికాసాన్నిఅవగాహనచేసుకోవడమే కాకుండా నన్నయమహాభారతరచనా విధానం, నన్నయకవితారీతులు, నన్నయభారతాంధ్రీకరణవిధానాన్ని అర్థం చేసుకుంటారు.

3.తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుని సృజనాత్మకసాహిత్యాన్నిబోధించడంద్వారావిద్యార్థులు సాహిత్యంపట్లసంవేదనను, అభిరుచినివిమర్శనాత్మకవిశ్లేషణాశక్తినిపొందుతారు.

4.ప్రబంధ ప్రక్రియా లక్షణాలను, కావ్య రచనలో అష్టాదశ వర్ణనల ప్రాముఖ్యతను, పద్య నిర్మాణం పట్ల అభిరుచిని సొంతం చేసుకుంటారు.

5. దక్షిణాంధ్రయుగవైశిష్ట్యం, రఘునాథనాయకుని సాహిత్య పోషణతో పాటు ఆ యుగ సాహిత్యాన్ని పరిచయం చేయడం ద్వారా కావ్యాల పట్ల అభిరుచి పెరుగుతుంది.

**ప్రశ్నాపత్రనమూనా**

అ – విభాగము **5x5=25 మా.**

సంక్షిప్తసమాధానప్రశ్నలు - ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇస్తూ, మొత్తం పదిప్రశ్నలుఇచ్చి, ఐదింటికిసమాధానంరాయమనాలి.

ఆ - విభాగము **5x10=50మా.**

వ్యాసరూపసమాధానప్రశ్నలు-ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇచ్చి
ఒకప్రశ్నకుసమాధానంరాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తంప్రశ్నలు5.

Andhra Pradesh State Council of Higher Education
(A Statutory body of the Government of Andhra Pradesh)
Revised UGSpecialTelugu Major & Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

Telugu –మేజర్ తెలుగు

తెలుగు-సెమిస్టర్ - III–మేజర్ - పేపర్ -4

**ఆధునికతెలుగుసాహిత్యచరిత్ర**

**అభ్యసన లక్ష్యాలు**

1.
ఆంగ్లభాషాప్రభావంవల్లవచ్చినపరిణామాలఫలితంగాఏర్పడినఆధునికతెలుగుసాహిత్యస్వరూపస్వభావాలనుతెలియజేయడం

ఆధునికకవిత్వంలోఏ విధమైన ఉద్యమాలు, వాదాలు, ధోరణులు ఎందుకు తలెత్తాయో తెలియజేయడం వల్ల సాహిత్యం పట్ల అవగాహన పెంపొందించడం

2. సామాజికమార్పులుసాహిత్యంలోఎలాప్రతిబింబించాయో గ్రహింప జేయడం

భావకవితాశాఖలను అధ్యయనం చేయడం ద్వారా కవిత్వం పట్ల అవగాహన పెంపొందించడం

3. ఆధునికసాహితీప్రక్రియలనుఅవగాహనచేసుకోవడంద్వారా, సమాజంపైసాహిత్యప్రభావాన్ని అర్థం చేసుకునేలా చేయడం

మార్క్సిజంకారణంగాప్రపంచవ్యాప్తంగావచ్చినభావవిప్లవఅవగాహన పెంపొందించడం

4. భిన్న కవితా శాఖలను, ఒకే కాలంలో వచ్చిన భిన్న సాహిత్య వస్తు వైవిధ్యాన్ని తెలియజేయడం

5. సమకాలీనఆధునికకవితాధోరణుల పట్లఅవగాహనకలిగించడం

అస్తిత్వవాదాలపట్లతమదైనవైఖరినిఏర్పరచుకునేలా చేయడం

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ – III–మేజర్ - పేపర్ -4

**ఆధునికతెలుగుసాహిత్యచరిత్ర- పాఠ్యప్రణాళిక**

**యూనిట్-I: ఆధునికకవిత్వం - ఆవిర్భావవికాసాలు**

1. ఆధునికకవిత్వలక్షణాలు
2. ఆధునికసాహిత్యంలోఉద్యమాలు, వాదాలు, ధోరణులు
3. ఆధునికకవిత్వప్రక్రియలు
4. ఆధునికతెలుగుసాహిత్యదీపధారులు- వీరేశలింగం, గిడుగురామమూర్తి, గురజాడఅప్పారావు

**యూనిట్-II: భావకవిత్వం**

5. భావకవిత్వం-నిర్వచనం, లక్షణాలు
6. భావకవితాశాఖలు
7. ప్రసిద్ధభావకవులు -రాయప్రోలుసుబ్బారావు, దేవులపల్లికృష్ణశాస్త్రి
8. కృతులు – సమీక్ష (నండూరి సుబ్బారావు (ఎంకిపాటలు), మంగిపూడి వేంకట శర్మ (నిరుద్ధ భారతం)

**యూనిట్-III: అభ్యుదయ, విప్లవ కవిత్వం**

9. అభ్యుదయకవిత్వం- నిర్వచనం,నేపథ్యం, మార్క్సిజంప్రభావం.
10. ప్రసిద్ధఅభ్యుదయకవుల పరిచయం -శ్లిష్టా, నారాయణబాబు, శ్రీశ్రీ, పఠాభి
11. విప్లవకవిత్వం– నిర్వచనం – లక్షణాలు
12. ప్రసిద్ధవిప్లవకవుల పరిచయం - శివసాగర్, వంగపండు, నగ్నముని, చెరబండ రాజు

**యూనిట్-IV: నవ్య సంప్రదాయకవిత్వం**

13. నవ్య సంప్రదాయం – స్వరూప స్వభావాలు – చరిత్ర
14. ప్రసిద్ధ నవ్య సంప్రదాయ కవుల పరిచయం - విశ్వనాథ సత్యనారాయణ, గడియారం, దుర్భాక, పుట్టపర్తి
15. అవధాన ప్రక్రియ – పరిచయం
16. ప్రసిద్ధ అవధాన కవుల పరిచయం–తిరుపతి వేంకట కవులు, కొప్పరపు సోదర కవులు

**యూనిట్-V: వచన కవిత్వం, సమకాలీన ఆధునిక కవితా ధోరణులు**

17. వచన కవిత్వం– ఆవిర్భావ వికాసాలు
18. స్త్రీవాద కవిత్వం– పరిచయం, నేపథ్యం, ప్రధానాంశాలు
19. దళితవాదం –పరిచయం, నేపథ్యం, ప్రధానాంశాలు
20. మైనార్టీవాదం, ప్రాంతీయవాదం–పరిచయం, నేపథ్యం, ప్రధానాంశాలు

**ఆధారగ్రంథాలు**

1. సాహిత్య చరిత్ర – పింగళి

2. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర – దివాకర్ల వేంకటావధాని

ఆశుకవి చక్రవర్తులు, అవధాన పంచాననులు – డా. రాపాక ఏకాంబరాచార్యులు

కొప్పరపు సోదరకవుల కవిత్వము – డా. గుండవరపు లక్ష్మీ నారాయణ

1. తెలుగుసాహిత్యసమీక్ష (రెండవసంపుటం) - ఆచార్యజి. నాగయ్య

2. తెలుగులోకవిత్వోద్యమాలు–(సం.)ఆవులమంజులత

3. ఆధునికతెలుగుసాహిత్యంలోవిభిన్నధోరణులు–(సం.)ఆచార్యకె.కె. రంగనాథాచార్యులు

4. చారిత్రకసామాజికనేపథ్యంలోతెలుగుసాహిత్యచరిత్ర - ఆచార్యముదిగంటిసుజాతారెడ్డి

5. తెలుగుసాహిత్యచరిత్ర – ద్వా.నా.శాస్త్రి

నిరుద్ధ భారతము – (వ్యా.) – ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు

**సూచించబడినసహపాఠ్యకార్యక్రమాలు**

1. ఆధునికకావ్యాలకుఆంగ్లమాతృకలను, ఆధునికతెలుగుసాహిత్యాన్నిప్రభావితంచేసిన రచనలనువిద్యార్థులచేతపరిశీలింపజేయడం.

2. తరగతిలోనివిద్యార్థులకుప్రత్యేకంగాఒక'రచయితను' అంశంగాఇచ్చివ్యక్తిగతప్రాజెక్టులు తయారుచేయించడం.

3. ప్రసిద్ధరచనలు - రచయితలు, కావ్యాలు-కవులుమొదలైనఅంశాల్లోక్విజ్ పోటీలునిర్వహించడం.

4. అంతర్జాతీయపరిణామాలఆధారంగావచ్చిన'మార్క్సిజం' పైబృందచర్చనిర్వహించడం.

5. సమకాలీనఅస్తిత్వవాదఉద్యమాలనుప్రత్యేకంగాపరిశీలింపజేయడం

6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకుసంబంధించినపర్యాటకప్రదేశాలనుసందర్శించడం.

**అభ్యసన ఫలితాలు**

ఈకోర్సువిజయవంతంగాముగించాక, విద్యార్థులుక్రిందిఅభ్యసనఫలితాలనుపొందగలరు.

1.
ఆంగ్లభాషాప్రభావంవల్లవచ్చినపరిణామాలఫలితంగాఏర్పడినఆధునికతెలుగుసాహిత్యస్వరూపస్వభావాలనుతెలుసుకుంటారు. ఆధునికకవిత్వంలోఏ విధమైన ఉద్యమాలు, వాదాలు, ధోరణులు ఎందుకు తలెత్తాయో తెలుసుకుంటారు.

2. భావకవితాశాఖలను అధ్యయనం చేయడం ద్వారా సామాజికమార్పులుసాహిత్యంలోఎలాప్రతిబింబించాయో గ్రహిస్తారు. 3. ఆధునికసాహితీప్రక్రియలనుఅవగాహనచేసుకోవడంద్వారాసమాజంపైసాహిత్యప్రభావాన్నిఅర్థం చేసుకుంటారు.

మార్క్సిజంకారణంగాప్రపంచవ్యాప్తంగావచ్చినభావవిప్లవాన్ని అర్థం చేసుకుంటారు.

4. భిన్న కవితా శాఖలను, ఒకే కాలంలో వచ్చిన భిన్న సాహిత్య వస్తు వైవిధ్యాన్ని అర్థం చేసుకుంటారు.

5. సమకాలీనఆధునికకవితాధోరణులనుఅవగాహనచేసుకోవడంవల్ల

అస్తిత్వవాదాలపట్లతమదైనవైఖరినిఏర్పరచుకుంటారు.

**<u>ప్రశ్నాపత్రనమూనా</u>**

అ – విభాగము 5x5=25 మా.

సంక్షిప్తసమాధానప్రశ్నలు - ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇస్తూ, మొత్తం పదిప్రశ్నలుఇచ్చి, ఐదింటికిసమాధానంరాయమనాలి.

ఆ - విభాగము 5x10=50మా,

వ్యాసరూపసమాధానప్రశ్నలు-ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇచ్చి

ఒకప్రశ్నకుసమాధానంరాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తంప్రశ్నలు5.

Andhra Pradesh State Council of Higher Education
(Statutory body of the Government of Andhra Pradesh)

Revised UGSpecialTelugu Major & Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

<u>తెలుగు-సెమిస్టర్ – III –మేజర్ - పేపర్ -5</u>

## <u>ప్రాచీన కావ్యం</u>

**<u>అభ్యసన లక్ష్యాలు</u>**

1. శ్లేష కవి చక్రవర్తిగా ప్రసిద్ధుడైన రామరాజభూషణుని పరిచయం, రచనలు, కవితా లక్షణాలను తెలియజేయడం

2. ప్రబంధ ప్రక్రియను ప్రబంధ లక్షణాలను, వసు చరిత్ర కావ్య వైశిష్ట్యాన్ని గ్రహించేలా చేయడం

3. గిరిక బాల్యం, విద్యాభ్యాసం అనే ఘట్టాల ద్వారా రామరాజభూషణుని శ్లేష చమత్కారాల పట్ల అవగాహన పెంపొందింప జేయడం

4. గిరిక, వసురాజుల మనస్తత్వ చిత్రణ ద్వారా కవి వర్ణనా నైపుణ్యాన్ని గుర్తించడం

5. పుష్పాపచయము మొదలైన ఘట్టాల ద్వారా కవి పద ప్రయోగ నైపుణ్యాన్ని గమనించడం

Andhra Pradesh State Council of Higher Education
(Statutory body of the Government of Andhra Pradesh)

Revised UG SpecialTelugu Major & Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు - మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ – III –మేజర్ - పేపర్ -5

**ప్రాచీన కావ్యం- పాఠ్యప్రణాళిక**

**యూనిట్ Iరామరాజ భూషణుడు**

1. కవి పరిచయం
2. కవిత్వ లక్షణాలు
3. రచనలు
4. అష్ట దిగ్గజ కవులు

**యూనిట్ IIవసు చరిత్రము**

5. ప్రబంధ లక్షణాలు
6. కావ్యపరిచయం
7. కావ్యేతివృత్తం

8.కావ్య వైశిష్ట్యం

**యూనిట్ III వసు చరిత్ర - తృతీయాశ్వాసం(ప్రథమ భాగం 1-61 పద్యాలు)**

9. ఇంద్రుని ప్రశంస (1-18 పద్యాలు)
10. గిరిక బాల్యం (19 – 37పద్యాలు)
11. గిరికా వసురాజుల ప్రణయం (38- 61పద్యాలు)
12. శ్లేష చమత్కారాలు

**యూనిట్ IVవసు చరిత్ర - తృతీయాశ్వాసం (ద్వితీయ భాగం 62-120 పద్యాలు)**

13. గిరికా వసురాజుల ప్రణయం (62 - 78పద్యాలు)
14. వసురాజు విరహం (79 -98పద్యాలు)
15. గిరికా విరహం (99- 120పద్యాలు)
16. శ్లేష చమత్కారాలు

**యూనిట్ V వసు చరిత్ర –తృతీయాశ్వాసం (తృతీయ భాగం 121-185 పద్యాలు)**

17. గిరికను చెలులు ఓదార్చడం (121-148పద్యాలు)
18. పుష్పాపచయము (149 - 178పద్యాలు)
19. శిశిరోపచారములు (179 – 185పద్యాలు)
20. శ్లేష చమత్కారాలు

**ఆధారగ్రంథాలు**

1. వసు చరిత్రము. 2001. శ్రీ రామ రాజ భూషణ కవి ప్రణీతము, శ్రీ తేవ పెరుమాళ్లయ్య తంజనగరం (వ్యా.), శ్రీ రామ రాజ భూషణ సాహిత్య పరిషత్.

2. వసు చరిత్రము. 2013. రామ రాజ భూషణుడు, దొరస్వామి శర్మ, రావూరి (పరి.), విజయవాడ; ఎమెస్కో బుక్స్

**సూచించబడినసహపాఠ్యకార్యకలాపాలు**

1. ఎంపిక చేసిన పద్యాలను విద్యార్థుల చేత పఠింపజేయడం, ఆలపింప చేయడం ద్వారా కవి సంగీత, సాహిత్య, శాస్త్ర పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకోవడం
2. వసు చరిత్ర వైశిష్ట్యాన్ని తెలుసుకోవడానికి విద్యార్థుల చేత ప్రబంధ లక్షణాలను అన్వయింపజేయడం
3. కవి శ్లేష చమత్కారాలను గమనించడం కోసం ఎంపిక చేసిన పద్యాలను విద్యార్థుల చేత పరిశీలింప జేయడం
4. కవి వర్ణనా నైపుణ్యాన్ని గ్రహించడానికి విద్యార్థులకు బృంద చర్చ నిర్వహించడం
5. కవి పద ప్రయోగ వైచిత్రిని తెలుసుకోవడానికి ప్రహేళిక (క్విజ్) వంటి భాషా క్రీడలను నిర్వహించడం

**ప్రతి పదార్థ, కంఠస్థ పద్యాలు**

**వసు చరిత్ర - తృతీయాశ్వాసం(ప్రథమ భాగం 1-61 పద్యాలు)**

జలకము లార్చి...... జోలపాడుచున్ (3-27)

వెలదుల్ దానును...........క్రీడింతురబ్బాలతోన్ (3-29)

గురుసవిధ ప్రదేశమున.......సఖీతతి కట్టివ యాంబ్రియమునన్ (3-30)

పంకజపాణి......హల్లక కలాపము లుంచు నదీలలామయున్ (3-31)

అనగుంగ్రీడల......తత్ప్రాప్తంబు గావించుచున్ (3-32)

వీణావాదన వేళలన్.......గిరి యాత్మశ్రీ ప్రభావంబునన్ (3-34)

తొలుదొలుతన్......నవలా నవలాలిత దృష్టి జాలముల్ (3-49)

**వసు చరిత్ర - తృతీయాశ్వాసం (ద్వితీయ భాగం 62-120 పద్యాలు)**

వినికలకంకు ఘోష.......మదిం దలపోయుచున్నెడన్ (3-71)

శతపత్రేక్షణ వెంటనంటిన......గురుదున్మీలన్మరుల్లోలమై (3-75)

అవనీనాథుడు వల్కుఁ ...... మామకమనః కంజాతముం బోలెడిన్ (3-84)

అతివగురుండు.......సందియ మందనేటికిన్ (3-88)

అవనీభర్త వినూతనాతను.....సంపత్పేటికిన్ వీటికిన్ (3-91)

లలనా రత్నము.......భటుశాస్త్ర శ్రేణికాభోసమున్ (3-100)

అమ్మక చెల్ల.......కన్యలు ధన్యలుగా వసుంధరన్ (3-113)

**వసు చరిత్ర –తృతీయాశ్వాసం (తృతీయ భాగం 121-185 పద్యాలు)**

ఇచ్చ హితాహితంబు.......పాంసుల పంకజావకుల్ (3-122)

సారస కైరవంబులకు......మనోజు ధాటికిన్ (3-129)

పరిమిళిత ప్రవాళ......శుకమండలి యాడెడిఁ గంటె పైపయిన్ (3-135)

వనజముఖుల్గనుంగొని....నొక్క సరోలలామమున్ (3-153)

ఆట కొలంకునం గరగి........ దల చూపెనో యనన్ (3-164)

కొండట విల్లు.......యంటినఁ గండుతూపులన్ (3-174)

ఆ వాక్యంబులో.........గనుఁ గల్వ వ్విప్ప నాళీజనుల్ (3-183)

**<u>అభ్యసన ఫలితాలు</u>**

1. ప్రాచీన తెలుగు సాహిత్యంలోని ప్రబంధ ప్రక్రియా వైశిష్యాన్ని గుర్తిస్తారు.

2. రామరాజభూషణుని కల్పనా చాతుర్యాన్ని తెలుసుకోవడం ద్వారా కల్పనా నైపుణ్యాన్ని పెంపొందించుకుంటారు.

3. శ్లేష, చమత్కారాలను అవగాహన చేసుకోవడంవల్ల విద్యార్థుల సంభాషణా నైపుణ్యం, వర్ణనా నైపుణ్యం పెంపొందించుకోగలరు.

4. ప్రబంధ ప్రక్రియలోని పద్యాలను చదవడం ద్వారా వర్ణనా నైపుణ్యం పెంపొందుతుంది.

5. పద ప్రయోగాల అవగాహన ద్వారా విద్యార్థులు తెలుగు భాషా నైపుణ్యాలను అభివృద్ధిచేసుకుంటారు.

**<u>ప్రశ్నాపత్రనమూనా</u>**

అ – విభాగము 5x5=25 మా.

సంక్షిప్తసమాధానప్రశ్నలు - ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇస్తూమొత్తం పదిప్రశ్నలుఇచ్చి, ఐదింటికిసమాధానంరాయమనాలి.

ఆ - విభాగము 5x10=50మా,

వ్యాసరూపసమాధానప్రశ్నలు-ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇచ్చి ఒకప్రశ్నకుసమాధానంరాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తంప్రశ్నలు5.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు - మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ – III –మేజర్ - పేపర్ -6

తెలుగు-సెమిస్టర్ – III –మైనర్ - పేపర్ -2

**ఆధునిక కావ్యం**

**అభ్యసన లక్ష్యాలు**

1. అభ్యుదయ కవిత్వ నాయకునిగా శ్రీశ్రీ గురించి తెలియజేయడం
2. అభ్యుదయ కవిత్వం పట్ల అవగాహన పెంపొందింప జేయడం
3. ఈ పాఠ్యాంశం ద్వారా మహాప్రస్థాన కావ్య వైశిష్ట్యాన్ని గ్రహింప జేయడం
4. మహాప్రస్థానంలోని మార్క్సిజమ్ ప్రభావాన్ని గుర్తింప జేయడం
5. ఈ ఖండికల ద్వారా శ్రీశ్రీ భావజాలాన్ని, అభ్యుదయ కవితా ధోరణిని పరిచయం చేయడం

(Statutory body of the Government of Andhra Pradesh)

Revised UGSpecialTelugu Major& Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు - మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ – III –మేజర్ - పేపర్ -6

తెలుగు-సెమిస్టర్ – III –మైనర్ - పేపర్ -2

**ఆధునిక కావ్యం- పాఠ్యప్రణాళిక**

**యూనిట్ I- శ్రీరంగం శ్రీనివాస రావు (శ్రీ శ్రీ)**

1. కవి పరిచయం
2. రచనలు
3. కవిత్వ శైలి
4. సమకాలీన అభ్యుదయ కవుల పరిచయం - దాశరథి, శ్లిష్టా, అనిశెట్టి, పఠాభి

**యూనిట్ II- అభ్యుదయ కవిత్వం**

5. అభ్యుదయ కవిత్వ నేపథ్యం
6. అభ్యుదయ కవిత్వ లక్షణాలు
7. అభ్యుదయ కవిత్వ విశిష్టత
8. అభ్యుదయ కావ్యాల పరిచయం - త్వమేవాహం, వజ్రాయుధం, రుధిర జ్యోతి, ఉదయం

**యూనిట్ III- మహాప్రస్థానం – మొదటి భాగం**

9. మహాప్రస్థానం
10. జయభేరి
11. ఋక్కులు
12. అవతారం
13. బాటసారి

**యూనిట్ IV -మహాప్రస్థానం – రెండవ భాగం**

14. ఐ
15. శైశవ గీతి
16. భిక్షువర్షీయసి
17. అద్వైతం
18. మిథ్యావాదం

**యూనిట్ V- మహాప్రస్థానం – మూడవ భాగం**

19. ప్రతిజ్ఞ
20. కవితా! ఓ కవితా
21. నవ కవిత
22. దేశ చరిత్రలు

23. జగన్నాథుని రథచక్రాలు

**ఆధార గ్రంథాలు**

మహాప్రస్థానం - శ్రీశ్రీ

జగన్నాథుని రథచక్రాలు కె.వి.రమణారెడ్డి

**సూచించబడినసహపాఠ్యకార్యకలాపాలు**

1. శ్రీశ్రీ గురించి విద్యార్థులకు ప్రహేళిక నిర్వహణ
2. అభ్యుదయ కవిత్వం పై బృంద చర్చ
3. శ్రీ శ్రీ కవితలను లయబద్ధంగా పఠింపజేయడం/ ఆలపింప చేయడం
4. శ్రీశ్రీ కావ్య ప్రతీకలు, కవితా శైలిపై వక్తృత్వ పోటీల నిర్వహణ
5. ఈ పాఠ్యాంశాల అవగాహనతో విద్యార్థుల చేత వచన కవితా రచనలను చేసే విధంగా ప్రోత్సహించడం

**అభ్యసన ఫలితాలు**

1. అభ్యుదయ కవిత్వ ఉద్యమ నాయకునిగా శ్రీశ్రీ ఎందుకు గుర్తించబడ్డాడో తెలుసుకోగలరు.
2. తెలుగు సాహిత్యంలో అభ్యుదయ సాహిత్య ప్రత్యేకతను తెలుసుకుంటారు.
3. ఈ కవితా ఖండికల ద్వారా అభ్యుదయ కవిత్వ తాత్విక భూమికను, మార్క్సిజమ్ ప్రభావాన్ని అర్థం చేసుకుంటారు.
4. మహాప్రస్థానంలోని సామాజిక తాత్విక దృష్టిని గమనించగలరు.
5. అభ్యుదయ కవిత్వ అభ్యాసం వల్ల కవితా నిర్మాణ శక్తి పెంపొందుతుంది.

**ప్రశ్నాపత్రనమూనా**

అ – విభాగము 5x5=25 మా.

సంక్షిప్తసమాధానప్రశ్నలు - ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇస్తూ, మొత్తం పదిప్రశ్నలుఇచ్చిఐదింటికిసమాధానంరాయమనాలి.

ఆ - విభాగము 5x10=50మా,

వ్యాసరూపసమాధానప్రశ్నలు-ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇచ్చి ఒకప్రశ్నకుసమాధానంరాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తంప్రశ్నలు5.

Andhra Pradesh State Council of Higher Education
(Statutory body of the Government of Andhra Pradesh)

Revised UG SpecialTelugu Major & Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు - మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ – IV–మేజర్ - పేపర్ -7

**ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శ**

**అభ్యసన లక్ష్యాలు**

1. కవి, కావ్యం,నిర్వచనాలు, ప్రాముఖ్యం, కావ్య హేతువులు, కావ్య ప్రయోజనాలను పరిచయం చేయడం
2. అలంకార శాస్త్ర పరిచయం, సిద్ధాంతాలు, ప్రసిద్ధ ఆలంకారికుల గురించి తెలియ జేయడం
3. అలంకార శాస్త్ర సిద్ధాంతాలైన రసము, ధ్వనిని స్థూలంగా పరిచయం చేయడం
4. తెలుగు సాహిత్య విమర్శ పుట్టుక, వికాసం, విమర్శకుల లక్షణాలు, రకాలు, విమర్శ మౌలిక లక్షణాలను తెలియజేయడం
5. ప్రాచీన తెలుగు సాహిత్యంలో విమర్శనాంశాలను అవగతం చేయడం

Andhra Pradesh State Council of Higher Education
(Statutory body of the Government of Andhra Pradesh)

Revised UGSpecial Telugu Major & Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు - మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ – IV–మేజర్ - పేపర్ -7

**ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శ- పాఠ్యప్రణాళిక**

**యూనిట్ I. కవి-కావ్యం - పరిచయం**

1. కవి, కావ్యం-నిర్వచనాలు
2. కావ్యహేతువులు
3. కావ్య భేదాలు
4. కావ్య ప్రయోజనాలు.

**యూనిట్II.అలంకారశాస్త్రం**

5. అలంకారశాస్త్ర పరిచయం– ప్రాధాన్యం
6. అలంకారశాస్త్ర సిద్ధాంతాలు –సంక్షిప్త పరిచయం (అలంకార, గుణ, రీతి, వక్రోక్తి సిద్ధాంతాలు)
7. ప్రసిద్ధ సంస్కృత ఆలంకారికులు -భరతుడు, ఆనందవర్ధనుడు, జగన్నాథుడు
8. ప్రసిద్ధ తెలుగు ఆలంకారికులు–విద్యానాథుడు, విన్నకోట పెద్దన, రామరాజభూషణుడు

**యూనిట్III.అలంకార శాస్త్ర సిద్ధాంతాలు**

9. రస సిద్ధాంతం – పరిచయం
10. రస సంఖ్య, రససంయన్నిష్ఠం, రస రాజము
11. ధ్వని సిద్ధాంతం– పరిచయం

12. శబ్ద శక్తులు (అభిధ, లక్షణ, వ్యంజన)

**యూనిట్IV.తెలుగు సాహిత్య విమర్శ**

13. తెలుగు సాహిత్య విమర్శ- పుట్టుక – వికాసం
14. దక్కను కవుల చరిత్ర – కావలి రామస్వామి (సంక్షిప్త పరిచయం)
15. విమర్శకుల రకాలు
16. విమర్శ మౌలిక లక్షణాలు

**యూనిట్V. ప్రాచీన తెలుగు సాహిత్యం – విమర్శనాంశాలు**

17. కావ్య అవతారికలు - పరిచయం
18. లక్షణ గ్రంథాలు - పరిచయం
19. గ్రంథ పరిష్కరణలు - పరిచయం
20. టీకలు – పరిచయం

**ఆధార గ్రంథాలు**


1. కావ్యాలంకార సంగ్రహం – (వ్యా)సన్నిధానం సూర్య నారాయణ శాస్త్రి
2. సాహిత్య దర్శనం - కె. వి. ఆర్. నరసింహం
3. సాహిత్య శిల్ప సమీక్ష – పింగళి లక్ష్మీ కాంతం
4. సాహిత్య సోపానములు - దివాకర్ల వేంకటావధాని
5. ప్రాచీన సంస్కృత ఆలంకారిక గ్రంథాలు - పుల్లెల శ్రీరామ చంద్రుడు
6. విమర్శ మౌలిక లక్షణాలు - ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య


**సహ పాఠ్య కార్యక్రమాలు**

1. నిర్దేశించిన పాఠ్యాంశాల ఆధారంగా ప్రహేళికలు నిర్వహించడం
2. ఆలంకారకులపై బృంద చర్చ నిర్వహణ
3. అలంకార శాస్త్ర సిద్ధాంతాలపై విమర్శనాత్మక వ్యాసాలు రాయించడం
4. సాహిత్య విమర్శ పుట్టుక వికాసంపై వక్తృత్వ పోటీలు జరపడం
5. ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శనాంశాలపై అసైన్మెంట్ ప్రాజెక్ట్ చేయించడం

**అభ్యసన ఫలితాలు**

1. కవి, కావ్యం, కావ్య హేతువులు, కావ్య ప్రయోజనాలపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుంది.
2. సాహిత్య విమర్శలో అలంకార శాస్త్ర ప్రాముఖ్యతను గుర్తిస్తారు.

3. అలంకార శాస్త్ర సిద్ధాంతాల పరిచయం కావ్యాన్ని సరిగ్గా అంచనా వేయడానికి తోడ్పడుతుంది.

4. తెలుగు సాహిత్య విమర్శ పుట్టుక, వికాసాల అభ్యసనం సాహిత్యాన్ని సరిగ్గా గ్రహించేలా చేయడంతో పాటు సాహిత్యాన్ని విద్యార్థులకు సన్నిహితం చేస్తుంది.

5. ప్రాచీన విమర్శనాంశాల అధ్యయనం నేటి సాహిత్య విమర్శకు తద్వారా విమర్శకు దిశా నిర్దేశం చేయగలదు.

**<u>ప్రశ్నాపత్రనమూనా</u>**

అ – విభాగము 5x5=25 మా.

సంక్షిప్తసమాధానప్రశ్నలు - ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇస్తూ, మొత్తం పదిప్రశ్నలుఇచ్చిఐదింటికిసమాధానంరాయమనాలి.

ఆ - విభాగము 5x10=50మా,

వ్యాసరూపసమాధానప్రశ్నలు-ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇచ్చి ఒకప్రశ్నకుసమాధానంరాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తంప్రశ్నలు5.

Andhra Pradesh State Council of Higher Education
(Statutory body of the Government of Andhra Pradesh)

Revised UG SpecialTelugu Major & Minor Syllabus under CBCS
(Implemented from Academic year 2023-24)Four yearsProgramme

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

<u>తెలుగు-సెమిస్టర్ – IV–మేజర్ - పేపర్ -8</u>

<u>తెలుగు-సెమిస్టర్ – IV–మైనర్ - పేపర్ -3</u>

**<u>తెలుగు నాటకం</u>**

**<u>అభ్యసన లక్ష్యాలు</u>**

1. తెలుగు నాటక సాహిత్య వైశిష్ట్యాన్ని తెలియ జేయడం

2. జానపద సాహిత్యంలో వీర గాథల ప్రాముఖ్యతను గ్రహింప జేయడం

3. సత్యహరిశ్చంద్ర నాటకం ద్వారా పౌరాణిక నాటక సాహిత్య ప్రత్యేకతలను గమనింప జేయడం

4. ప్రతాపరుద్రీయ నాటకం ద్వారా చరిత్ర, సంస్కృతుల ప్రాధాన్యాన్ని గుర్తించేలా చేయడం

5. సామాజిక సమస్యలను ప్రతిబింబించడానికి సాంఘిక నాటకం ఒక బలమైన ప్రక్రియని తెలియ జేయడం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు - మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ – IV–మేజర్ - పేపర్ -8

తెలుగు-సెమిస్టర్ – IV–మైనర్ - పేపర్ -3

**తెలుగు నాటకం– పాఠ్యప్రణాళిక**

**యూనిట్I. తెలుగు నాటక సాహిత్యం**

1. నాటక ప్రక్రియ – పరిచయం
2. నాటక సాహిత్య వికాసం
3. నాటక రకాలు
4. ప్రసిద్ధ నాటక రచయితలు

(కందుకూరి వీరేశలింగం, ధర్మవరం రామకృష్ణమాచార్యులు,

కోలాచలం శ్రీనివాసాచార్యులు, కాళ్లకూరి నారాయణ రావు)

**యూనిట్ II జానపదం (వీర గాథలు)**

5. వీరగాథలు – పరిచయం, ప్రాముఖ్యం

6. వీరగాథలు – లక్షణాలు, భేదాలు

7. బాల నాగమ్మ – వీర గాథ (ఇతివృత్తం, వైశిష్ట్యం)

8. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి – వీరగాథ (ఇతివృత్తం, వైశిష్ట్యం)

**యూనిట్ IIIపౌరాణికం**

9. సత్య హరిశ్చంద్ర(బలిజేపల్లి లక్ష్మీ కాంతం) - సంక్షిప్త పరిచయం

10. కవి పరిచయం - బలిజేపల్లి లక్ష్మీ కాంతం

11. పాత్ర చిత్రణ - సత్య హరిశ్చంద్ర

(హరిశ్చంద్రుడు, చంద్రమతి, నక్షత్రకుడు, విశ్వామిత్రుడు)

12. సత్య హరిశ్చంద్ర - నాటక విశిష్టత

**యూనిట్ IV చారిత్రకం**

13. ప్రతాప రుద్రీయం - సంక్షిప్త పరిచయం

14. కవి పరిచయం – వేదం వేంకటరాయశాస్త్రి

15. పాత్ర చిత్రణ – ప్రతాప రుద్రుడు, యుగంధరుడు, ఢిల్లీ సుల్తాను, పేరిగాడు

16. ప్రతాప రుద్రీయం - నాటక విశిష్టత

**యూనిట్ Vసాంఘికం**

17. కన్యాశుల్కం - సంక్షిప్త పరిచయం

18. కవి పరిచయం - గురజాడ అప్పారావు

19. పాత్ర చిత్రణ - గిరీశం, మధుర వాణి, కరకట శాస్త్రి, రామప్ప పంతులు

20 . కన్యా శుల్కం - నాటక విశిష్టత

**ఆధార గ్రంథాలు**

1. తెలుగు నాటక వికాసము - డా. పోణంగి శ్రీరామ అప్పారావు

2.జానపద సాహిత్యం - వీరగాథలు - తంగిరాల సుబ్బారావు

3. సత్య హరిశ్చంద్ర - బలిజేపల్లి లక్ష్మీ కాంతం

4. ప్రతాప రుద్రీయం - వేదం వేంకటరాయశాస్త్రి

5. కన్యా శుల్కం- గురజాడ అప్పారావు

**సూచించబడినసహపాఠ్యకార్యకలాపాలు**

1. స్థానిక నాటక కళాకారులతో పరిచయం/ ఉపన్యాసం/ ప్రదర్శన/ ముఖాముఖి నిర్వహణ
2. స్థానిక వీరగాథల గుర్తింపు, సేకరణ
3. విద్యార్థుల చేత ఏకపాత్రాభినయాలు చేయించడం
4. చారిత్రక నాటక సాహిత్యంపై విద్యార్థుల బృంద చర్చ
5. ఎంపిక చేసిన నాటకాలను విద్యార్థుల చేత ప్రదర్శింపజేయడం

**అభ్యసన ఫలితాలు**

1. నాటక సాహిత్య ప్రాధాన్యతను అర్థం చేసుకోవడంతో పాటుప్రముఖ నాటక కర్తల గురించి తెలుసుకుంటారు.
2. వీరగాథల పరిచయం ద్వారా స్థానిక వీరుల త్యాగాలను గుర్తిస్తారు.
3. ఈ పాఠ్యాంశం ద్వారా సత్య వైశిష్ట్యాన్ని కూడా గమనించగలరు.
4. చరిత్రను నాటకంగా ఎలా మలచాలో తెలుసుకుంటారు.
5. సమాజంలోని సమస్యలను అవగాహన చేసుకుంటారు.సమాజ లోపాల పూరణకు నాటకం దోహదపడే విధానాన్ని తెలుసుకుంటారు.

**ప్రశ్నా పత్రనమూనా**

**అ – విభాగము 5x5=25 మా.**

సంక్షిప్తసమాధానప్రశ్నలు - ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇస్తూ, మొత్తం పదిప్రశ్నలుఇచ్చిఐదింటికిసమాధానంరాయమనాలి.

**ఆ - విభాగము 5x10=50మా,**

వ్యాసరూపసమాధానప్రశ్నలు-ప్రతియూనిట్నుంచితప్పనిసరిగారెండుప్రశ్నలుఇచ్చి ఒకప్రశ్నకుసమాధానంరాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తంప్రశ్నలు5.

ప్రత్యేక తెలుగు - మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ – IV–మేజర్ - పేపర్ -9

తెలుగు-సెమిస్టర్ – IV–మైనర్ - పేపర్ -4

**తెలుగులో బాల సాహిత్యం**

**అభ్యసన లక్ష్యాలు**

1. తెలుగులో బాల సాహిత్యం గురించి, బాల సాహితీవేత్తల గురించి పరిచయం చేయడం
2. పాట ప్రత్యేకతను, ప్రక్రియా విశిష్టతను గుర్తింప జేయడం
3. బాలల కథల ప్రక్రియా వైవిధ్యాన్ని, ప్రాధాన్యతని తెలియ జేయడం
4. బాలల సాహిత్యంలో నవల పోషించిన పాత్ర గురించి అర్థం చేసుకునేలా చేయడం
5. తెలుగులో శతక సాహిత్య ప్రాధాన్యతను గురించి, తెలుగు బాల శతక వైశిష్ట్యాన్ని గురించి అవగాహన పెంచడం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.

ప్రత్యేక తెలుగు మేజర్ & మైనర్ సిలబస్ (నాలుగు సంవత్సరాల వ్యవధి)

సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు

తెలుగు-సెమిస్టర్ – IV–మేజర్ - పేపర్ -9

తెలుగు-సెమిస్టర్ – IV–మైనర్ - పేపర్ -4

**తెలుగులో బాల సాహిత్యం– పాఠ్యప్రణాళిక**

**యూనిట్ I. తెలుగులో బాలసాహిత్యం**

1. బాల సాహిత్యం – పరిచయం, వికాసం
2. ప్రసిద్ధ బాల సాహిత్యం
3. బాల సాహిత్యం - విశిష్టత
4. ప్రసిద్ధ బాల సాహిత్య వేత్తలు

(చింతా దీక్షితులు, న్యాపతి రాఘవ రావు, వెలగా వెంకటప్పయ్య)

**యూనిట్II. పాట**

5. చందమామ రావే – అన్నమయ్య
6. ఏనుగు పాట – గురజాడ అప్పారావు
7. అమ్మదొంగా – పాలగుమ్మి విశ్వనాథం
8. బాలల పాటలు -వైశిష్ట్యం

**యూనిట్III. కథ**

9. మిత్ర లాభం - జంబుక వృత్తాంతం
10. తెనాలి రామకృష్ణుని కథ – కాశీ పండితుని గర్వ భంగం (తిలకాష్ట మహిష బంధనం)
11. కాశీ మజిలీ కథలు–యజ్ఞ శర్మ కథ
12. బాలల కథలు- వైశిష్ట్యం

**యూనిట్IV. నవల - బుడుగు**

13. కవి పరిచయం – ముళ్ళపూడి వేంకట రమణ
14. బుడుగు నవల –ఇతివృత్తం
15. పాత్ర చిత్రణ – బుడుగు, రాధ, పిన్నిగారు, బాబాయ్, సీత
16. బాలల నవలలు - వైశిష్ట్యం

**యూనిట్V. శతకం - తెలుగు బాల శతకం**

17. కవి పరిచయం – జంధ్యాల పాపయ్య శాస్త్రి
18. తెలుగుబాల శతకం –సంక్షిప్త పరిచయం
19. తెలుగుబాల శతకం – 1 నుంచి 20 వ పద్యం వరకు

(‘తెనుగుదనము వంటి తీయందనము లేదు’ నుంచి ‘ఫణిని మట్టుపెట్టి బాలు గాపాడిన’ వరకు)

20. బాలల శతకాలు - వైశిష్ట్యం

**ఆధార గ్రంథాలు**

1. బాలసాహిత్యం –చింతా దీక్షితులు
2. బుడుగు – ముళ్ళపూడి వేంకట రమణ
3. తెలుగుబాల శతకం– జంధ్యాల పాపయ్య శాస్త్రి
4. తెనాలి రామకృష్ణ కథలు –(అను) శ్రీమతి పి. రాధా చలపతి, (సంపా.) ఎల్. ఎన్. శేషగిరి రావు (పుట 31-37)
5. కాశీ మజిలీ కథలు – బ్రహ్మశ్రీ మధిర సుబ్బన్న దీక్షిత కవి (5&6 భాగములు) – (అను.) శ్రీ ఇచ్ఛాపురపు రామచంద్రం (పుట 45-454)
6. అంతర్జాల వనరులు

**సూచించబడినసహపాఠ్యకార్యకలాపాలు**

1. పద్య పఠన పోటీలను నిర్వహించడం
2. బాల సాహిత్య విశిష్టతను గుర్తించడానికి వస్తువు, భాష, వర్ణనలపై బృంద చర్చ నిర్వహణ, గేయాలను రచింపజేయడం, పాడించడం, రికార్డు చేయడం
